# ముసుగు

— కప్పగంతుల మల్లికార్జునరావు

'న్ని లక్షల పేవర్ పెద్ద బాంబులకు ఒకేసారి పెద్ద పెద్ద ...ష్ణలు పడ్డట్టు కుంభపోతగా కురుస్తూంది ...ం. నిత్యావసర వస్తువుల మార్కెట్టులో ...ట్టపగలే కటిక చీకటి కమ్ముకొంది. ధరల ...ంతో రైలు పోటీ పడుతున్నట్టు పరుగెత్తుతోంది.

...హాన్య మానవుడిలా, వర్షపు దుప్పట్ల ముసుగు ...కొని ముడుచుకు కూర్చున్నాయి చిన్న చిన్న ...షన్లు.

...మా ఊరి స్టేషన్ దగ్గరవుతోంది. ఆత్రత, ...దోళన, అనుమానం, భయం ఎక్కువవు...న్నాయి. శారద ఎలా ఉందో?

...రైలు పెట్టెపై నుంచి క్రిందికి జారుతున్న ...ష్షపు ధారల్లో శారద రూపమే కన్పిస్తోంది నాకు. శారద వెంకటస్వామి మామ కూతురు. పాల...శిల్పం. బంగారు పిచ్చుక. అంధులు సైతం ...మిస్తారు. నేను ప్రేమించడం తప్పా?

...నా తప్పు — బీదవాడు కావటం. నిరుద్యోగిగా ...లి పోవటం. వీటన్నిటికన్నా పెద్ద తప్పు ...మించానని శారదకు చెప్పక పోవటం!

చిన్నతనంలోనే నా కెవరో వర్గ దృక్పథం ...రిపోశారు. ఆ సంబంధమైన పారిభాషిక పదాలను ...యోగిస్తూ విమర్శించడం అలవాటైంది. ...టస్వామి మామ ధనవంతుడు. సహజంగానే నా ...ర్కు ఆయనకు వ్యతిరేకంగా ఉండేది.

అలా ఆర్థికంగా వెంకటస్వామి మామ, నేను ...డు భిన్నవర్గాలకు చెందినా, స్వభావ సిద్ధంగా ...ు నా వర్గ లక్షణాలు లేనేలేదు. ఎన్ని అభ్యుదయ ...ర్లు చెప్పినా, నేను ఎక్కువ వాడినన్న భావన ...మనసులో ఉండేది. మిధ్యా భేషజాలు జాస్తి. ...ర్ని అడగటం అగౌరవంగా భావించేవాడిని.ఇతరుల ...అవసరాలను కనిపెట్టి వాటిని తీర్చాలన్న కోరిక ...డేది. అలాగే నా ప్రతిభను అంతా గుర్తించాలన్న ...న కూడా ఉండేది.

ఇలా సింహావలోకనం చేసుకొంటే, నా స్వభావం ...నేనెంతో నష్టపోయానని నా కివాళ అనిపిస్తోంది. ...ములో చాలా ముఖ్యమయినది శారద.

బంగారు పంజరంలో చిలుక లనుకొన్నానుగాని, ...దకు ఎన్ని స్వంత ఆలోచనలున్నాయి? ఎంతటి ...వ్యక్తిత్వం ఉంది? ఎంత బాగా రాసిం దా ఉత్తరం?

"బావా!

...పారిపోయి మిలిటరీలో చేరావా? ఎవరిమీద ...వు? నువ్వు ప్రయోజకుడివని, గొప్పవాడివని ...పించుకోవటానికి మిలిటరీలోకి పారిపోయావా? ...క, తల్లిదండ్రులకైనా ఉత్తరం వ్రాయక ...ం— నీ గొప్పతనానికి నిదర్శనమా? లేకపోతే ...నికి తార్కాణమా?"

అవును. తా నసలు ఎందుకు పారిపోయాడు? ...తను నిరుద్యోగి. ఊరంతకీ చులకన. ఏవేవో ...ంతాలు చెప్తాడు కానీ, ఆచరణ దగ్గరికొచ్చే ...వెనుకంజ. ఇంటా బయటా అందరికీ లోకు...వ్వాడు తాను. తన ప్రతిభను ఎవరూ గుర్తించ...బాధ, లోకంమీద ఏవగింపు!

...తండ్రి ఏదో పని చేయమంటాడు. చదువుకొని ఉద్యోగం చేయటం ఎంత అగౌరవం? ఇంట్లో దరిద్రం. బయట గుర్తింపు రావటం లేదు. ఏం చెయ్యటం?

శారదను తాను ప్రేమించానని చెప్పినప్పుడు వెంకటస్వామి మామ ఎన్ని మాటలన్నాడు? ఎంత అగౌరవపరిచాడు?

"ఒరేయ్! ప్రేమించటానికి కులం, బంధుత్వం అనే అర్హతలు చాలుననుకొన్నావా? వర్గ పోరాటమని ఉపన్యాసా లిచ్చావుగా? మరి నాది ధనిక వర్గం; నీది బీదవర్గం. పోరాడాల్సిన వర్గంలో వాళ్ళతో ప్రేమ లేమిట్రా? నా చిన్న చితనంలో ఇలాంటి కబుర్లు చెప్పిన వారంతా ఇవాళ కేపిటలిస్టులు అయ్యారు. పోనీ అలా ఏదో సిద్ధాంతపు ముసుగులో ఎదిగే శక్తి నీకు ఉందా? ఉంటే ఇలా ఇంకా నిరుద్యోగిగా మిగిలి పోయే వాడివా? ఒక చిన్నసైజు ట్రేడ్ యూని యన్ నాయకుడివన్నా కాలేకపోయావా? అటు రాజకీయ శక్తి, ఇటు ఆర్థిక శక్తి లేని నీకు నా పిల్లను ఆశావ్యామోహాలు ఉంటంచటం కాదా? అందుకే ఏ విప్లవాలైనా ముందు మనసుల్లో పుట్టాలి బావ, నాలిక చివర్లలో కాదు. నా అనుమానం నువ్వు నా కన్నా, నాన్న డబ్బునే ఎక్కువగా ప్రేమించావేమోనని! అందుకే పారిపోయావు.

నా ఆలోచనను నువ్వు అంగీకరించవు. అయితే, వెంటనే వచ్చేసేయ్, బావా! ఇద్దరం కలిసి అవసరమైతే ఊరివిడిచి తిరుగుబాటు చేద్దాం. ప్రేమ విప్లవాన్ని నడుపుదాం. వస్తావు కదూ?"

శారద ఉత్తరం చేరగానే రెక్కలు కట్టుకుని వెళ్ళి పోవాలనుకున్నాను కానీ, మిలిటరీలో సెలవులు అంత సులభంగా దొరుకుతాయా? ఈ లోగా నాన్న దగ్గరినుంచి ఉత్తరం.

"ఒరేయ్! నీ అమాకీ తెలుసుకొన్న దేవ రనుకున్నావ్? శారదరా. ఆ పిల్ల వ్రాసిన ఉత్తరానికి జవాబిచ్చే ధైర్యంకూడా లేకపోయిందా? నిన్ను మనసారా ప్రేమించిన నేరానికి ఇప్పుడు ఆ పిల్ల మంచం పట్టిందిరా. బూర్జువా తండ్రి నైనా తన ఆలోచన వైపు తిప్పుకో కలిగింది. కానీ అభ్యుదయ ప్రేమికుడి నుంచి ప్రేమ కాకపోయినా కనీసం సానుభూతినికూడా పొందలేకపోయింది. ఏ మాత్రం మానవత్వం ఉన్నా, ఆ పిల్ల ఉత్తరానికి జవా బివ్వకుండా ఉంటావా? కనీసం ఈ ఉత్తరమైనా నీ కళ్ళు తెరిపిస్తుందా?"

ఎంత ఆత్మావలోకనం చేసుకున్నా, నా తత్వంలో లోపం నా కర్థం కాలేదు. కానీ, శారదను నేను ప్రేమించాను. అది మాత్రం వాస్తవం. అది నా హృదయానికి తెలుసు ఎంతగా ప్రేమించానో! ఎలా చెప్పుకోను? శారదకే చెబుతాను, స్వయంగా వెళ్ళి.

నాన్నకు బయలు దేరుతున్నట్లు ఉత్తరం వ్రాశాను. కానీ, బయలుదేరటానికి మరో నెల పట్టింది. బయలుదేరే ముందు బోలెడు డబ్బు పెట్టి శారదకు ఎన్నెన్నో బహుమానాలు కొన్నాను. మా నాన్న, అమ్మ, పోవత సోదరీమణులకు దస్తావు చేశానా?

ఏలా నాగపూర్ దాటా వచ్చాక, ఎవరో దేబు కొట్టేశారు. ఎన్నో ఏళ్ళ కష్టం! అలా కత్తెర పోయింది! అయినా ఆ నష్టాన్ని గురించి ఆలోచించే తీరికేది? శారద ... శారద ...

ఎలా ఇష్టపడనుకొన్నావ్? నా కష్టానికి, ప్రతిభకు అప్పనంగా వారసుడివై పోదామన్న దుర్మార్గపు ఆశ పనికి రాదురా,అబ్బీ! నీ ప్రతిభ నిరూపించుకో. అప్పుడు వస్తే ఆలోచిస్తా. అంతవరకూ శారద ఊసు ఎత్తకు. మర్యాదగా ఉండు. తెల్సిందా?"

అన్ని మాటలు అంపరి ఎదుట అనిపించుకొని ఇంక ఆ ఊళ్ళో ఎలా ఉండగలడు? తన ప్రతిభ నిరూపించుకోవద్దూ? ఆఖరికి మిలిటరీ శరణ్యం అయింది.

ఇంత జరిగినా శారద తనను ప్రేమించింది. ఎందుకు? తనలో ఏ గొప్పతనాన్ని చూచి?

"బావా!

ప్రేమించటానికి కారణాలు అక్కర్లేదు. మజ్నూని లైలా ఏం చూసి ప్రేమించింది? దేవదాసు పార్వతిలో ఏంచూసి ప్రేమించాడు? అన్నన్ని ఉపన్యాసా లిచ్చేవాడివి ఒక్కసారి నాతో ప్రేమిస్తున్నానని చెపితే నీ కిన్ని తిప్పలు, నా కింత బాధ తప్పేవిగా? పారిపోయే ముందైనా నా హృదయం తెలుసుకుందా మని ప్రయత్నించావా? ను వ్వింత పిరికివాడివని ఊహించి ఉంటే నీ కర్తవ్యాన్ని నేనే బోధించి ఉండేదాన్ని. అసలు మన ప్రేమకు, పెళ్ళికి నాన్న అడ్డం కేమిటి? పోరాటాలని కబుర్లు చెబుతావ్? ఆ మాత్రం ఆలోచన ప్రేమ విషయంలో రాలేదా? నే నయితే మా నాన్నను ఎదిరించే దాన్ని. నీతో లేచి వచ్చేదాన్ని. నాన్న బలం డబ్బు. ఆ డబ్బును ఆశించ నప్పుడు భయమేమిటి, బావా? ఎదిరించే శక్తికి కీలకం

• • • •

మా ఊరుకు వెళ్ళటానికి దిగాల్సిన స్టేషను చిన్నది. పాసెంజరు బండికే జనం అంతంత మాత్రం

ఉండేవారు. నేను మిలటరీలోకి వెళ్ళిపోయాక మా ఊరు ఎంతోఅభివృద్ధి చెందిందని, ఎన్నో పరిశ్రమలు, కొత్త ఆఫీసులు వచ్చాయని ఒక మిత్రుడు వ్రాశాడు. ఎక్స్‌ప్రెస్ రైలుకూడా ఆగుతున్నదంటే ఆ అభివృద్ధి ఫలితమేమో?

రైలు ఆగింది. వర్షం కురుస్తూనే ఉంది. ప్లాట్ ఫారం మీద ఒక్క పురుగు కనిపించ లేదు. ఈ వర్షంలో ఊరు చేరటం ఎలా? నన్ను మించిన సామాను ఉందే?

పోర్టరుకోసం నా కళ్ళు రైలు స్టేషనంతా వెతికాయి. స్టేషనులో మార్పేమీలేదు. ఎవరోమా ప్రాంతం వారు ఎమ్. పి. అయి ఉండాలి. స్టేషనులో రైలు ఆపించగలడు కాని, పాపం ఆ పెద్దమనిషి పాసెంజర్లని ప్రతి బండికి ఎలా సమకూర్చగలడు? రైలు బయలు దేరుతా నన్నట్లు కూత వేసి బెదిరించింది.

భుజబలాన్ని ఉపయోగించి సామాను స్టేషను వరండాలోకి చేరవేశాను. రైలు వెళ్ళిపోయింది. నేను తప్ప ఆ రైల్లో మరెవరూ దిగలేదు.

"బాబూ! జట్కా కట్టమంటారా?"

"జట్కానా?" నేను ఎగతాళిగా నవ్వాను. "వద్దు. ఆటోలో వెళతాను."

ఈ సారి నవ్వే వంతు జట్కా అతని దయింది.

"ఏంటి, బాబూ? ఇదేం ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, హైదరాబాద్అనుకుంటుండారా ఏంటి? ఇక్కడ రిక్షాలైనా, ఆటో లైనా, టాక్సీ లైనా మా గుర్రబ్బండ్లే. మీ కెందుకు? రేసు గుర్రంలా నడిపిస్తాగా జట్కాని."

నా మిత్రుడు ఊళ్ళోకి ఆటోలు, రిక్షాలుకూడా వచ్చాయని వ్రాశాడేమరి!

ఆ స్టేషనులో జట్కా బండ్ల ఫోర్సు నాకు తెలియనిదేం కాదు. ఏనాటినుంచో నాలుగు జట్కా బండ్లు స్టేషను వారసత్వంగా ఉండేవి. చుట్టూ పది గ్రామాలకు ఆ నాలుగు బండ్లే శరణ్యం. స్టేషనుకు మా ఊరు రెండు మైళ్ళ దూరం. చాలా మంది ఆ రోజుల్లో నడిచి పోయేవారు. ఎవరైనా సామానుతో రైలు దిగితే, జట్కా వాళ్ళ ఉచ్చులో ఇరుక్కున్నట్లే. పది బేరాల వంతు డబ్బు గుంజే వారు. అలాసంపాదించిన డబ్బు జట్కావాళ్ళ తాగుడుకే సరిపోదు. ఇక గుర్రానికి దాణా ఏం పెడతారు? ఎండుగడ్డి పరకలు వేసిన గుర్రాలు రేసుగుర్రాల్లా పరుగెత్తమంటే పరుగెత్తుతాయా? గుర్రం పరుగెత్తుతూ చేసే చప్పుళ్ళ కన్నా, జట్కా సారధి చేసే చప్పుళ్ళ హడావుడి జాస్తిగా ఉండేది.

"ఏంటి, బాబూ? మళ్ళా వర్షం ఎక్కువయ్యేట్టుండది. త్వరగా బేరం కుదర్చండి. ఎళ్ళిపోదాం."

తప్పేదేముంది?

జట్కా అతను అడిగిన మొత్తం వినేసరికి నా తల తిరిగిపోయింది? రెండు సార్లు ఢిల్లీ దాకా ప్రయాణం చెయ్యొచ్చు! అంత చల్లని వాతావరణంలోనూ నా శరీరం కోపంతో వెచ్చబడింది. ఇది నా అసహాయతను, ఆత్రతను గమనించి చేసే దోపిడీ! ఎక్స్‌ప్లాయిటేషన్.

మరో బండి ఏమైనా ఉందేమోనని వాకిట్లోకి చూచాను. ఏమీ లేవు. పర్సులో పోయిన డబ్బుపోగా, జేబులో మిగిలిన డబ్బు లెక్కించాను. అవసరార్థం అడిగినంత ఇద్దామన్నా చాలదు. బేరం ఆడక తప్పదే!

పాసెంజర్ ఏదోవస్తున్నట్టుంది. బెల్లుకొట్టారు. ఆదుర్దాను అణచుకోటానికి నేను సిగరెట్టు వెలిగించాను.

"మీలాంటి వారు కూడా బేరాలాడితే మేం బతికే దెలా, బాబూ? మీ సామాను... ఆ వర్షం... గుర్రంలాగాలిగా? కష్టపడేవాడికి తెలుస్తుంది, సార్! మీకు ఇష్టమయితేనే ఎక్కండి. లేకపోతే లేదు."

తనే గుర్రం అయినట్లు మాట్లాడేడు జట్కా అతను! ఒకే మాట, ఒకే బాణం అన్నట్లు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్లాట్‌ఫారం మీద ఒక షెల్టర్‌లోకి వెళ్ళి బీడీ వెలిగించుకు కూర్చున్నాడు.

మంచంలో పడి నా కోసం ఆశగా ఎదురు చూస్తున్న శారద నా కంటి ముందు కన్పించింది. త్వరగా... త్వర త్వరగా వెళ్ళాలి!

కానీ, ఎలా? ప్రేమికుల మధ్య ఎన్నిఅవాంతరాలు?

అకస్మాత్తుగా దేవదాసు కథలో ఆఖరి ఘట్టం గుర్తు కొచ్చింది. నా స్థితితో పోల్చుకొన్నాను.

ఇలాగే వర్షం... పైగా తనకిలాగా, దేవదాసు ఆరోగ్యం బాగాలేదు. జట్కా బండి ఊళ్ళోకి వెళ్ళడానికి రోడ్డూ మంచిది లేదు. అయినా, దేవదాసుకు జట్కా సులభంగా దొరికింది. అపస్మారక స్థితిలో ఉండీ గమ్యాన్ని చేరుకోగలిగాడు. చనిపోయినా పార్వతికి వార్త చేరేలా చేయగలిగేడు. బండివాడి మంచితనం కారణమా? లేక దేవదాసు బండివాడికి ముట్టచెప్పిన డబ్బు కారణమా?

తను...? ఆరోగ్యంగా ఉన్నాడు. శారదను త్వరగా చేరుకోవాలని ఆందోళన పడిపోతున్నాడు. జట్కా ఉంది. అది ఊరు చేరటానికి రోడ్డు ఉంది. అయినా తనకీ, శారదకీ మధ్యనున్న రెండు మైళ్ళ దూరం తగ్గే మార్గం కన్పించటం లేదు. ఎంచేత? తన దగ్గర డబ్బు లేకపోవటమా? బండివాడి దోపిడీ దృక్పథం వల్లా?

ప్రేమించటానికి, ప్రేమ సాఫల్యం కావటానికి, ప్రియురాలిని కలవటానికి కూడా డబ్బు కావాలి. డబ్బు అన్ని అవరోధాలను అధిగమించగలదు!

స్టేషనుమాస్టరు దగ్గరికెళ్ళి మార్గాంతరం విచారించాను.

"ఆ నాలుగు జట్కాలవారిదీ ఒక యూనియన్, సార్! వాళ్ళ తాతల కాలంలో స్టేషన్‌ను గుత్తకు తీసుకున్నారట. రిక్షాలను, ఆటోలను రానివ్వరు. అందుకు ఎంత గొడవయిందనుకున్నా రీ మధ్య?"

అంటే బండ్లవాళ్ళు మోనాపలీ ఎస్టాబ్లిష్ చేశారన్నమాట! కాంపిటేషన్‌ను ప్రతిఘటిస్తున్నారన్న మాట!

"మీలాగా స్టేషన్ సంగతి తెలీక దిగితే ఇదే గోల. సామాను లేకపోతే ఫర్వాలేదు. సామానుంటే ఆకాశాని కెక్కి కూర్చుంటారు. మొన్నీ మధ్య హో ఫామిలీ వాళ్ళకేం జరిగిందనుకున్నారు?"

స్టేషనుమాస్టరు చెప్పే కథ నేను వినలేదు.

## గురి

నా కలం
ఒక బాణం!
ఆలోచన
దాని ప్రాణం!
ఆవేశం
దాని వేగం
ఆవేదన
దాని పదును
అన్యాయం వైపు
దాని గురి!

— టి. గౌరీశంకర్

## గులకరాయి

నగం చిరిగిన ప్రకటనలా
ఎంతకూ అర్థం కాదు
ఆమె అందం
నబ్బు పూసిన సీసాల్లాగా
ఎప్పటి కప్పుడు జారిపోతాయి
ఆలోచనా వలయాలు
చిల్లులు పడ్డ సిగరెట్టు లాంటి చూపుకు
సౌందర్యా స్వాదన చేతకాదు
ఆమె కాలి గోళ్ళు సైతం
నా కళ్ళని అజ్ఞాపించే అలవ
ఆ సమ్మోహనా సముద్రంలో
చిన్న గులకరాయిని నేను.

— బి. చంద్ర





అల్లంత దూరంలో వస్తున్న మరో జట్కాపైన నా ఆశ కేంద్రీకృతమైంది. ఇన్ టర్నల్ కాంపిటేషన్.

జట్కా వచ్చింది. రెండో జట్కా అతనితో నేను బేరం ఆడబోతూంటే మొదటి అతను ప్రత్యక్షమయ్యాడు.

''బాబుగోరు ఊరికికొత్తలా గుందిరా, రంగా! ఆటో కావాలంట! బండికిమాత్రం గీసి గీసి బేరమాడ్తన్నారు.''

చిత్రం! రంగడు కూడా మొదటి జట్కా అతను ఎంత అడిగాడో, ఖచ్చితంగా అంతే అడిగాడు. అవే మాటలు! యూనిటీ ఇన్ ఎక్స్ప్లాయిటేషన్!

పాసెంజర్ బండి వచ్చింది. నాలో మరో ఆశ. ఈ బండిలో కూడా ఎవరూ పాసెంజర్లు దిగకపోతే జట్కాలకు డిమాండు అసలు ఉండదుకదా? అప్పుడు కాస్తంత దిగిరాక పోతారా?

పాసెంజరులో నలుగురు గుంపుగా దిగారు. అందులో మధ్యనున్న అతని చేతిలో బ్రీఫ్‌కేస్ మొదటి జట్కా అతను అందుకొన్నాడు. బేరసారాలు లేవు. నలుగురినీ జట్కా ఎక్కించుకు వెళ్ళిపోయాడు.

''కొత్తవాడిననే నా దగ్గర బేరం? ఏ బేరం ఆడకుండా వాళ్ళను ఎక్కించుకెళ్ళాడేమా వాడు?''

''బలే వారు, బాబూ, మీరు. ఆ రెవరనుకున్నారు? మా యూనియన్ నాయకుడు—''

నిమిష నిమిషానికి నాలో టెన్షన్ పెరుగుతోంది. బండి చేసుకుపోయి ఊరికి వెళ్ళీ వెళ్ళగానే మా నాన్నను బండికి డబ్బులడగటం నాకు పరువు తక్కువ. పైగా నాన్న దగ్గర ఉంటుందో ఉండదో? అయినా, బండివాడిని బ్రతిమలాడుకొనేకన్నా అదే మంచిదని తోచింది ఆఖరికి.

బండి అతడిని పిల్చి సామాను బండిలో పెట్టమన్నాను.

''బేరం కుదర్చండి, బాబూ, ముందు. మల్లా ఆడక పోయాక గొడవెందుకు? కట్టం సూసి సెప్పండి.''

ఇంకా చెప్పేదేమిటి? ఇందాక బేరమాడాడుగా?

''అది రెండు జట్కాలున్నప్పటి బేరం, బాబూ! ఇప్పుడు ఒక్క జట్కానే ఉంది. కాస్పేపాగితే మంచి

ఁఉల్తుందేమో. ఎవరు సూసొచ్చారు?''
ఁటేషన్ పోగానే డిమాండు పెంచేశాడన్న వర్గ దృక్పథ సిద్ధాంతం విరగడి నవ్వింది.
ఁపం వచ్చింది. ఏహె అన్నాను.
ఁలిట్రీ బట్టలేసుకోగానే బయపడ్తామనుకో బాబూ! వట్టి మాటలెందుకు? మీకిట్ట నే ఎక్కండి. నేకపోతే నేదు.''

జట్కావారిని ఏ వర్గంలో చేర్చాలో నాకు కాలేదు. రంగడు జట్కా ఎక్కి తోలు ఁ పోయాడు.

ఁటికి నాలో మిలిటరీతనం పైకి వచ్చింది. ఁ, తెగువ నా మవులిక స్వభావాలను తన్ను పైకొచ్చాయి. స్టెన్‌గన్నులను పట్టుకొని, కొండల్లో తిరిగిన నాకు ఈ సామాను, ఁష్టం ఒకలెక్కా?

ఁథ్యా గౌరవాల ముసుగు తొలగించాను. సామాను ఁత్తుకొని లెఫ్ట్... రైట్... అంటూ మార్చ్ ఁ.

ఁరు దగ్గరవుతోంది. శారద దగ్గరవుతోంది. ఁనేళ్ళ క్రితం, పదిహేను నిమిషాల క్రితందాకా ఁల్ని దూరం చేసిన శక్తి— ఇప్పుడు దగ్గర ఁన్న శక్తి ఏమిటి? కేవలం డబ్బేనా? —ఆలోచన! ఁదు. ఆశా వ్యామోహం, మిధ్యా గౌరవంకోసం ఁలాట కూడా మమ్మల్ని విడగొట్టటానికి కారణ కాదూ?

ఁశమ శక్తికిగల అసలు విలువ గ్రహించడం, ఁ బేషజాలను వదిలేయటం — ఇప్పుడు దగ్గర ఁన్న శక్తులు కాదూ?

ఁ ముసుగులు లేకుండా మనిషి మనిషి ఁంగా ఉండటంలో ఎంత మధురిమ ఉంది?

ఁర్షంలో తడిశాను. మనసులోని మాలిన్యం ఁళన మయిపోయింది. ముసుగులు తొలగి ఁాయి. ధైర్యం, సాహసం, ఉత్సాహం ఁంచాయి.

ఁరుగా శారద ఇంటికే వెళ్ళాను.

ఁకిట్లోనే కన్పించింది శారద. కానీ, నేను ఆశించి ఁ ఆనందంతో ఆహ్వానించలేదు. మంచంలోనూ_

ఁఒక్క పదినిమిషాలు ముందరొచ్చినా, నిన్ను ఁలన్న దాని కోరిక తీరేది కదరా! ఆ ఆఖరి ఁ కూడా తీర్చలేకపోయావు. నీకోసం కలవరించి ఁంచి కళ్ళు మూసింది. ఛీ... చాతకాని తనాన్ని, ఁనాన్ని సిద్ధాంతాల ముసుగు కప్పి తిరిగే నీలాంటి ఁ ప్రేమించటం ఆ పిల్ల తప్పు. ప్రేమకు కత్తి ఁ పొడిచావు కదురా!'' నాన్న నన్ను చూచి ఁా అసహ్యంగా మొహం పక్కకు తిప్పుకున్నాడు.

ఁముసుగు... ముసుగు...

ఁను శారద వైపే చూస్తున్నాను. దగ్గరవుతున్నా ఁంటున్న సమయంలో శారద నాకు చాలా ఁం అయిపోయింది. ఏ జట్కా, ఆటో, జెట్ ఁఎక్కి, ఎంత డబ్బు ఖర్చు చేసి ఆమెను అందుకో ఁ?

ఁూర్జువా వెంకటస్వామి మామ— నా ద్వంద్వ ఁతి— మిలటరీ రూల్సు, రైలు స్టేషన్లలో పిక్‌పాకెటీర్లు... జట్కాబండి వాళ్ళు... ట్రేడ్ యూనియన్ నాయకులు... అందరూ ముసుగుల్లో భయంకరంగా నా కళ్ళముందు కన్పిస్తున్నారు.

''చచ్చిన ఆ పిల్లను తలుచుకుంటేనే మన కడుపు తరుక్కుపోతేందే! ప్రేమించిన వెధవైతే అలా బెల్లం కొట్టిన రాయిలా చూస్తూ నిలబడతాడా? వాడసలు నిజంగా ఆ పిల్లను ప్రేమించాడా అని!''

అవును! శారదను నేను నిజంగా ప్రేమించానా? ప్రేమిస్తే అలా పారిపోగలుగుతానా? పోయినా ఉత్తరం రాగానే రెక్కలు కట్టుకు చేరనా? బండివాళ్ళు కాదంటే సిద్ధాంత చర్చలు చేస్తానా?

లేదు. శారదను నేను ప్రేమించాననుకోటం భ్రమ! నేను నిజంగా ప్రేమించింది— ఆమె వెనక నున్న బూర్జువా వెంకటస్వామి ధనాన్ని!

నా మనసుకు అంటుకొని ఉన్న చివరి ముసుగు తెర తొలిగింది.

నే నిప్పుడు నిజంగా శారదను ప్రేమిస్తున్నాను— ఆమె చనిపోయినా సరే! *



బైద్యనాథ్

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ 60 సం॥ల క్రితం స్థాపించబడి దేశవిదేశాలలో ఆయుర్వేద ఔషధములు తయారుచేయు పెద్ద సంస్థగా ప్రఖ్యాతి గాంచినది.

SHREE BAIDYANATH AYURVED BHAWAN LTD. CALCUTTA

ప్రాచీన ఆయుర్వేద గ్రంథముల ననుసరించి 700 రకముల ఆయుర్వేద ఔషధములు కలకత్తా, పాట్నా, ఝాన్సీ, అలహాబాద్ మరియు నాగపూరులలోని 5 కర్మాగార ములలో అత్యంత అధునాతన పద్ధతిలో బైద్యనాథ్‌చే తయారుచేయబడు చున్నవి.

బైద్యనాథ్ ఔషధాలు 300 విక్రయశాలలు మరియు 60,000 ఏజన్సీలు మరియు ఔషధ విక్రేతలద్వారా భారతదేశ మంతటా లభించుచున్నవి.



మీ కుటుంబ ఆరోగ్యమునకు
బైద్యనాథ్ ఔషధములయందు విశ్వాసముంచండి.

INTERMARK/ SBAB/ 16

బైద్యనాథ్: ఆయుర్వేద శాస్త్ర ప్రామాణికతకు మారుపేరు

విక్రయశాలలు ఆంధ్రప్రదేశ్ : 21-7-802, హైకోర్టు ఎదుట, హైదరాబాద్-2.
కర్ణాటక : టి.వి.కె. అయ్యంగార్ రోడ్, బెంగుళూర్.